జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం



# అయోధ్య లోశ్రీరాముని ప్రతిష్ట జరిగి ఒక మాసం పూర్తి అయినా సందర్భంగా హిందువులు శివ భక్తుల పాదయాత్ర



పటాన్చెరు ఫిబ్రవరి 22 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) :- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రం నుండి బొంతపల్లి శ్రీ భ్రమరాంబ సహిత వీరభద్ర స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేసిన హిందూ చైతన్య జాగరణ సమితి జిన్నారం మండల శాఖ మరియు శివస్వాముల వివిధ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జాగరణ సమితి అధ్యక్షులు వడ్ల ఆనంద్ చారి గొర్ల శ్రీనివాస్ కుర్మా రవీందర్ యాదవ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి వంగేటి రాజి రెడ్డి మ్యాదరి శంకరయ్య బండి మహేందర్ గౌడ్ బురెడ్డి గారి రాజేందర్ రెడ్డి పల్నాటి భాస్కర్ పల్నాటి శ్రీనివాస్ యాదం వినోద్ గుప్తా వడ్ల రామ్ మూర్తి చారి గవిండ్ల రంగా రెడ్డి ఎరపుల అశోక్ వడ్ల అశోక్ నక్క నరేందర్ మసాబోయిన శ్రీశైలం బుక్క శ్రీకాంత్ దానారం బాల గౌడ్ మెట్టు అనిల్ గౌడ్ ఆంజనేయులు యాదవ్ వడ్ల నరేష్ చారి గవిండ్ల నర్సింహ్మా రెడ్డి ప్రవీణ్ తదితరులుపాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 22 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) :- జిన్నారం మండల పరిధిలోని లక్ష్మీపతిగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిన్నారం గుమ్మడిదల మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు యువకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రంజాన్ నెల సమీపిస్తుండడంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి.. మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి..



జనవహిణి బ్యూరో భానుబాబు :- హైదరాబాద్ ,ఫిబ్రవరి 19 రంజాన్ నెల సమీపిస్తున్న నేపథ్యంలో పండగ ఏర్పాట్లకు సంబంధించి హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది.. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ స్నేహలత శోభన్ రెడ్డి ,వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, మాజీ హెూంమంత్రి ఎమ్మెల్సీ మహమూద్ అలీ , ఎంఐఎం ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ , బలాలా , కౌసర్ మొయినుద్దీన్ , మహమ్మద్ మజీద్ హుస్సేన్ , మీర్ జుల్ఫికర్ అలీ , మహమ్మద్ ముబిన్ , ఎమ్మెల్సీలు మీర్జా రహమాత్ బెగ్, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెండి. బీఆరెస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.రంజాన్ నెల సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు తీసుకోవలసినటువంటి చర్యలపైన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సూచనలు చేశారు.. దీంతోపాటు హైదరాబాద్ ఎమ్మెల్యేలు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వచ్చినటువంటి సమస్యలు, పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ ఎమ్మెల్యేలు మంత్రి పొన్నం ప్రభాకర్కి పలు సూచనలు చేశారు.. రంజాన్ నెలలో నగరంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.. మసీదుల వద్ద నీటి టాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు.. నగరంలో మసీదుల వద్ద అదనపు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ఓల్డ్ సిటీ కి తాగు నీరు అందించే మీరాలం పంపు హౌజ్ ని రిపేర్ చేపించాలని కోరారు.. మక్కా మసీదు , షాహి మసీదు లను రిపేర్ చేయడం తో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు... డ్రైనేజి లను శుభ్రపరచాలని ఇమామ్ లకి , మోజన్ లకి జీతాలు రిలీజ్ చేయాలన్నారు.. రంజాన్ నెల కోసం హైదరాబాదులో ఏర్పాటు చేసిన విధంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని కోరారు.. దింతో పాటు నగరంలో షాపులు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని , ఫుట్ పాత్ ల వద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.. రంజాన్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలన్నారు.. నగరంలో కుక్కల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.. స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.. చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టాలని చెత్త సేకరణ ఆటోలు పూర్తిగా అన్ని కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వస్తున్న మొదటి రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.. మసీదుల వద్ద శామియానాలు , వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.. హైదరాబాద్ ఎమ్మెల్యేలు కోరిన అంశాలపై మంత్రి అధికారులను అడిగి



తెలుసుకున్నారు.. అన్ని కాలనిల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. మంచినీటి ట్యాంకర్లు అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు..ఓవర్ లోడ్ పడినప్పుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ఫర్మర్లు అదనంగా ఉంచడంతో పాటు మొబైల్ ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.. అదనపు శానిటేషన్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కి సూచించారు.. ఎంఐఎం ఎమ్మెల్యేలు కోరిన విధంగా రంజాన్ మాసం సందర్భంగా షాపులు 24 గంటలు నడుపుకోవడాన్ని పరిశీలించాలన్నారు.. ఫుట్ పాత్ ల పై ఉండే చిరు వ్యాపారులను ఇబ్బందులు కలిగించవద్దని హైదరాబాద్ ,సైబారాబాద్ , రాచకొండ పోలీస్ అధికారులతో పాటు లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు.రంజాన్ నెలలో ఇఫ్తార్ తో పాటు షేహార్ సమయాల్లో తనిఖిల పేరుతో ఇబ్బందులు కలిగించవద్దని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు సూచించారు... రంజాన్ పండుగ నిధుల విషయంలో సీఎంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు..వచ్చే నెల రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండి రంజాన్ నెల ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉమర్ జలీల్ , జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, హైదరాబాద్ కలెక్టర్ అనుధిప్ దురషెట్టి , ఇతర విభాగాల ఉన్నతాధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# హాజరత్ శంషా ఖాద్రి దర్గా ఉర్సు లో పాల్గొన్న ఎంపీపీ కరుణా అజయప్రసాద్



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 22 :- బషీరాబాద్ మండల కేంద్రం లో జరుగుతున్న హాజరత్ శంషా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు బషీరాబాద్ మండల ఎంపీపీ కరుణా అజయప్రసాద్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ ప్రసాద్, మల్లికార్జున్,శ్రవణ్,బన్సీలాల్,హన్మంతు,నర్సింలు,శ్రీకాంత్,అనూప్, నరేష్,రియాజ్,సతీష్,రఘు,రాము,శేఖర్,ముక్తర్తదితరులుపాల్గొనారు


# చార్జి తీసుకున్న వెంబడే వైన్స్ షాప్ లను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఆప్కారి ఎస్సై పురుషోత్తం రెడ్డి






జనవాహిని న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 22 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని మద్యం దుకాణాలను తనిఖీ చేసిన ఆప్కారి ఎస్సై పురుషోత్తం రెడ్డి ఇట్టి విషయమై ప్రతి మద్యం షాపుల్లో ప్రభుత్వం ఇచ్చిన ధరలకు మందును అమ్మాలి లేదంటే వారిపై తగు చర్య తీసుకుంటామని ఎక్కువ డబ్బులు వసూలు చేసిన ఎటువంటి ప్రలోభాలకు పాల్పడిన చిన్న పిల్లలకు మద్యం అమ్మిన రోడ్డుకు దగ్గరగా మద్యం షాపులు ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దీనిని గమనించి ప్రతి ఒక్క మందు షాపుల యజమానులు బాధ్యతగా నడుచుకోవాలని ఆయన చెప్పడం జరిగింది. అయితే ఒక్క మద్యం షాపుకు ఒకటే పర్మిట్ రూము ఉండాలని అంతకుమించి ఉంటే తగు చర్యలు తీసుకోబడును అని కూడా చెప్పడం జరిగింది అంతేకాక ప్రతి ఒక్క మద్యం షాపుల వారు సమయపాలన పాటించాలని వారికి సూచనలు ఇచ్చారు. మండల పరిధిలోని సంగాయిపల్లి తండా లో బెల్లం ద్రవాన్ని స్వాధీనంచేసుకున్నారు.

# శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 22 (జనవాహిని ప్రతినిధి శ్రీనివాస్) :- పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రతిష్ట మహోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యువకులు ఆలయ కమిటీ సభ్యులు భారీ ఎత్తున వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడంజరిగింది.